లక్ష్మీనరసింహస్వామికి కల్యాణోత్సవ సేవ

స్వామివారి నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూలై 24: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో బుధవారం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై ఊరేగించారు. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహహోమం జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. సంకష్ట హరచతుర్థి సందర్భంగా అనుబంధ పర్వత వర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామికి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 6వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామి వారి ఖాజానకు రూ. రూ. 10,67,521ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

విష్ణు పుష్కరిణిలో స్నాన సంకల్పం

యాదగిరికొండపైన విష్ణుపుష్కరిణిలో త్వరలో స్నాన సంకల్ప నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. పాత ఆలయంలో కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద స్నాన సంకల్పం నిర్వహించారని, ఈ ఆచారాన్ని ఆగస్టులో పునరుద్ధరిస్తామన్నారు. ఇందుకు గతంలో టికెట్ ధర రూ. 50 ఉండగా ప్రస్తుతం రూ. 250గా నిర్ణయించినట్లు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద

అడ్డగూడూరు పీహెచ్‌సీలో మందులు పరిశీలిస్తున్న డీప్యూటీ డీఎంహెచ్ఓ

అడ్డగూడూరు, జూలై 24: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆమె తనిఖీ చేశారు. మందుల స్టాక్, రికార్డులను పరిశీలించారు. దవాఖాన ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు. ఆమె వెంట జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుమన్ కళ్యాణ్, మండల వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని ధర్నా


కోర్టు ఎదుట ధర్నా నిర్వహిస్తున్న లాయర్లు

చౌటుప్పల్, జూలై 24 : చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. రామన్నపేటలో సబ్‌కోర్టు ఏర్పాటు చేస్తూ వెలువడిన జీఓ నంబర్ 50ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 60 శాతం కేసులు ఉన్న చౌటుప్పల్‌ను వదిలి కేవలం 40 శాతానికి పరిమితమైన రామన్నపేట కోర్టుకు సబ్‌కోర్టు ఇవ్వడం సరికాదన్నారు. దీనికి నిరసనగా మూడు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అన్ని వసతులు అందుబాటులో ఉన్న చౌటుప్పల్‌లో కోర్టు ఏర్పాటు చేస్తేనే కక్షిదారులకు లబ్ధి సులభంగా న్యాయం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేశ్, సభ్యులు జెల్ల రమేశ్, పి.మహిపాల్‌రెడ్డి, జె.శేఖర్, శ్రీశైలం, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకటాచలం, కానుగుల వెంకటయ్య, ఎస్ఆర్ భిక్షపతి పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

భూదాన్‌పోచంపల్లి, జూలై 24 : బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు, అనంతరం జలాల్‌పూర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ప్రతి నెలా పిల్లల బరువు చూడాలని, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, అంగన్‌వాడీ టీచర్ సీహెచ్ మంగ, అధికారులు ఇందిర, భార్గవి, నిఖిత, మనీష పాల్గొన్నారు.

స్వీయ నియంత్రణతోనే ప్రమాదాల నివారణ

- జిల్లా రవాణాశాఖ అధికారి సాయికృష్ణ

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రవాణాధికారి సాయికృష్ణ

యాదగిరిగుట్ట, జూలై24: డ్రైవర్లు స్వీయ నియంత్రణ పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని జిల్లా రవాణాశాఖ అధికారి సాయికృష్ణ పేర్కొన్నారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డిపో మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజినీర్ హనుమనాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

రాజాపేట, జూలై 24 : దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ కోరారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆమెపై ఎస్ఐ ఉపేందర్‌యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల సాధన సమితి నాయకులు జెల్ల మహదేవ్, దాసరి జగన్నాథం పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

- కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ
- ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట : మాజీ మంత్రి కేటీఆర్ పేరున యాదగిరిగుట్ట దేవస్థానంలో పూజలు నిర్వహించి వస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా తుర్కపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్‌లోని పైలాన్ పార్క్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

భువనగిరి అర్బన్, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను బుధవారం భువనగిరి పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ఆగమైన హైదరాబాద్‌ను ప్రత్యేక రాష్ట్రంలో ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత మాజీ మంత్రి కేటీఆర్‌దే అన్నారు. దిగ్గజ కంపెనీలన్నింటికీ తెలంగాణను డ్రీమ్ డెస్టినేషన్‌గా, ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన మహనీయుడని ప్రశంసించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అతికం లక్ష్మీనారాయణ, ఓం ప్రకాశ్, సందెల సుధాకర్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కుతాడి సురేశ్, వళ్లపు విజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్టలో..

యాదగిరిగుట్ట : కేటీఆర్ జన్మదిన వేడుకలను యాదగిరిగుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆరోగ్యంగా ఉండి పార్టీ శ్రేణులకు అండగా నిలువాలని ఆలయంలో మొక్కులు చెల్లించి సంకల్పం చేపట్టారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, మాజీ సర్పంచ్ బీరయ్య, పార్టీ జిల్లా నాయకులు ఆరె యాదగిరి, బీర్ల మహేశ్, మాసాయిపేట అధ్యక్షుడు గుణగంటి బాబురావుగౌడ్, నాయకులు పేరబోయిన సత్యనారాయణ, ముక్కర్ల సతీశ్ యాదవ్, వాసం రమేశ్, బీమగాని నర్సింహ గౌడ్, ఆరె శ్రీధర్‌గౌడ్, షేక్ దావూద్, గడ్డం చంద్రం, ఆటో కార్మిక యూనియన్ అధ్యక్షుడు ర్యాకల రాజు, నాయకులు పాల్గొన్నారు.

రాజాపేటలో స్వీట్లు పంపిణీ

రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, సందిల భాస్కర్‌గౌడ్, ఎర్రగోకుల జశ్వంత్, చెల్మిడి వెంకటేశ్, ఉప్పల యగ్గౌడ్, బాలకృష్ణ, పాండరి పాల్గొన్నారు.

తుర్కపల్లిలో..

తుర్కపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బీకునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కర్ణాకర్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ముత్యాలు, కోఆప్షన్ మాజీ సభ్యుడు రహమత్‌షరీఫ్, ఎండీ యాకూబ్, రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

మోటకొండూరులో..

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్‌వై గ్రామశాఖ అధ్యక్షుడు బొట్ల మహేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ సెక్రెటరీ జనరల్ నర్సింహులుయాదవ్, కోఆప్షన్ మాజీ సభ్యుడు బురాన్, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నర్సింహ, నాయకులు గంధమల్ల మధు, భూమండ్ల పరశురాములు, మధు, అమ్మనబోలులో మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాయిని రాంచంద్రారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బీస కృష్ణంరాజు, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరులో అన్నదానం

ఆలేరురూరల్ : కేటీఆర్ జన్మదిన వేడుకలను ఎన్ఆర్ఐ చింతకాయల క్రాంతికృష్ణతేజ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రాంతికృష్ణతేజ తన స్వగ్రామం సాయిగూడెంలో పలువురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున బ్యాంక్‌లో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, మాజీ పట్టణాధ్యక్షుడు మొరిగాడి వెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : పట్టణకేంద్రంలోని పైలాన్ పార్కులో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసీ సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేశంగౌడ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, సుర్వి మల్లేశ్‌గౌడ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, చిన్నం బాలరాజు, కొత్త పర్వతాలు యాదవ్, కానుగు బాలరాజు పాల్గొన్నారు.

రోగులకు పండు, బెడ్లు పంపిణీ

ఏపీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, గంజి విజయ్‌కుమార్, రాజు, ఈశ్వర్, వినోద్, నరేశ్, సాయి, కృష్ణ, శివ, మధు, రాజేశ్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నరసింహ, నాయకులు కట్టెల భిక్షపతి, పాండురంగ నాయక్, యాదిరెడ్డి, గడ్డం పెంటయ్య, జంగయ్య, సురేశ్, నలపరాజు రమేశ్, బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

రామన్నపేటజూలై 1 : మండలకేంద్రంలోని సుభాశ్‌సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, ఆవుల నరేందర్, గర్దాసు విక్రం, బండ శ్రీనివాస్‌రెడ్డి, సాల్వేరు అశోక్, జాడ సంతోశ్, మిర్యాల మల్లేశం, రామిని లక్ష్మణ్, లవనం రాము, బాలగోని శివ, పున్న వెంకటేశం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, నాయకులు శ్రీరాముల అయోధ్య, కాకునూరి వెంకట్‌రెడ్డి, మాదాను ఆంథోని, నాగులపల్లి దేవగిరి, బాలెంల అరవింద్ పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకుబ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి సీత వెంకటేశం, గునిగంటి మల్లేశం గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు .

రాజాపేటలో కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

ఆలేరురూరల్ : కేక్ కట్ చేస్తున్న భిక్షమయ్యగౌడ్, నాయకులు

మోటకొండూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఏపీఎఫ్ ఫౌండేషన్ చైర్మన్ ఆకాశ్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రామన్నపేట దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి,నాయకులు

మోత్కూరు : కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు

అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, జూలకంటి
- పుట్టపాకలో అమరవీరుల వర్ధంతి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్, జూలకంటి రంగారెడ్డి, నాయకులు

సంస్థాన్ నారాయణపురం, జూలై 24: ప్రజల కోసం తమ ప్రాణాలనే ఫణంగా పెట్టిన పుట్టపాక అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు విస్తృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో బుధవారం సీపీఎం నాయకులు మర్రి నర్సిరెడ్డి, సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, నడికుడి బుచ్చయ్య 25వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. నాయకులు అమరులై 25 ఏండ్లు గడిచినా ఇక్కడి కార్యకర్తలు వారి ఆశయ సాధనలో ప్రజలతో మమేకమై పని చేయడం అభినందనీయమన్నారు. దేశంలో అధికంగా ఉన్న పేద, మధ్య తరగతి ప్రజల వల్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రూ.26 లక్షల కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ ఆ వర్గ ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరుగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ పేదల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అమరుల యాది పేరుతో రూపొందించిన పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాచకొండ రమేశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, నాయకులు సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, దొడ్డ యాదిరెడ్డి, శ్రీనివాస్ చారి, మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, ముత్యాలు, పిట్ట రాములు, కోట రమేశ్, ఆనగంటి రమేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పుట్టపాక గ్రామంలో అమరవీరుల వర్ధంతి సందర్భంగా బుధవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ ట్రస్ట్ సహకారంతో నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సారథ్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శిబిరంలో 47 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేశ్, ఆమనగంటి వెంకటేశ్, సీనియర్ జర్నలిస్ట్ మర్రి మహేందర్‌రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత, కోశాధికారి మర్రి మనోహర్‌రెడ్డి, నాయకులు అమరేందర్, శ్రీకాంత్, నరసింహ, శంకరయ్య, సాయి కిరణ్, నరేశ్, లింగస్వామి,మహేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల బాధ్యతల స్వీకరణ

రామన్నపేట, జూలై 24: ఇటీవల నిర్వహించిన బదిలీల్లో మండలంలోని వివిధ గ్రామాలకు కేటాయించిన పంచాయతీ కార్యదర్శులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నీర్నెముల పంచాయతీ కార్యదర్శిగా ఎం. లక్ష్మీనర్సమ్మ, దుబ్బాకకు కె. కవిత, ఉత్తటూరుకు ఎ.ఉపేందర్, శోభనాద్రిపురానికి ఎం. పవన్‌కుమార్, లక్ష్మాపురం ఎన్. విఠల్‌కుమార్, వెల్లంకి గ్రామానికి ఆర్. మోహన్ బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన కార్యదర్శులకు గ్రామస్తులు శాలువాలతో సత్కరించారు.

కాటేపల్లి బ్రిడ్జిపై గుంతల పూడ్చివేత

కాటేపల్లి బ్రిడ్జిపై గుంతలను పూడుస్తున్న అధికారులు

ఆత్మకూరు(ఎం), జూలై 24 : మోత్కూర్–భువనగిరి రహదారి వెంట కాటేపల్లి బ్రిడ్జిపై ఉన్న గుంతలను అధికారులు బుధవారం పూడ్చి వేయించారు. రోడ్డు గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్న తీరుపై ఈ నెల 21న నమస్తే తెలంగాణలో 'కాటేపల్లి బ్రిడ్జిపై గుంతలు' శీర్షికన వార్త ప్రచురితమైంది. దాంతో స్పందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు బ్రిడ్జిపై ఉన్న గుంతల్లో మట్టి పోయించి పూడ్చి వేయించారు. సమస్య పరిష్కారం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన బీజేపీ, కాంగ్రెస్

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి

మోత్కూరు, జూలై 24 : తెలంగాణ ఆత్మగౌరవాన్ని బీజేపీ నాయకులు మోదీకి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రబాబుకు తాకట్టు పెట్టారని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలను విస్మరించాయన్నారు. తెలంగ